క్లుప్తంగా

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



డిచ్‌పల్లి: మండల కేంద్రంలో మంగళవారం సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్సీ కవిత చిత్రపటాలకు బీఆర్ఎస్ నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. డిచ్‌పల్లికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయడం, రైతులకు రుణమాఫీపై హర్షం వ్యక్తం చేస్తూ, క్షీరాభిషేకం నిర్వహించినట్లు తెలిపారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింత శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు నారాయణరెడ్డి, నాయకులు శక్కరకొండ కృష్ణ, డాక్టర్ షాదుల్లా, విశ్వప్రకాష్, సాయిలు, అంబర్‌సింగ్ విఠల్ రాథోడ్, ప్రమోద్, రాథోడ్ సుధాం, అమీర్, నయీమ్, అంజయ్య పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకాంతచారి జయంతి



నిజామాబాద్ సిటీ: తెలంగాణ మలిదశ ఉద్యమం తొలి అమరుడు శ్రీకాంతచారి 36వ జయంతి వేడుకలను మంగళవారం నగరంలో అఖిల భారత విశ్వకర్మ యువజన సంఘం(ఏబీవీయూఎస్) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్ష,కార్యదర్శులు బత్తిని ప్రదీప్ ఆచార్య, పోల లోహిత్ ఆచార్య అధ్వర్యంలో శ్రీకాంత చారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గౌరవ అధ్యక్షుడు సజ్జనం భానుచందర్ ఆచార్య, కోశాధికారి శివ, ధనుంజయ్, అఖిల్, నిజామాబాద్ రూరల్ ఇన్‌చార్జి నరేందర్, సంతోష్ పాల్గొన్నారు.

వేవా ఆధ్వర్యంలో..



విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘం(వేవా) ఆధ్వర్యంలో శ్రీకాంతాచారి జయంతి వేడుకలు నిర్వహించారు. వినాయక్‌నగర్ హనుమాన్ జంక్షన్‌లో శ్రీకాంతాచారి త్యాగాలను సంఘం జిల్లా అధ్యక్షుడు రాఘవపురం గోపాలకృష్ణాచార్య కొనియాడారు. వేవా డివిజన్ గౌరవ అధ్యక్షుడు నూనె రాంచందర్ చారి, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, హన్మాండ్లుచారి, విశ్వబ్రహ్మణ ఉద్యోగులు పాల్గొన్నారు.


రాష్ట్రంలో విద్యావ్యవస్థ నిర్వీర్యం

నిజామాబాద్‌అర్బన్: రాష్ట్రంలో విద్యావ్యవస్థ నిర్వీర్యమైందని తెలంగాణ విద్యార్థి పరిషత్ నగర అధ్యక్షుడు అఖిల్ అన్నారు. తెలంగాణ మలిదశ అమరుడు శ్రీకాంతచారి జయంతిని పురస్కరించుకొని మంగళవారం ఆయన విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ గాడితప్పిందన్నారు. నాయకులు మహేష్, సుజింత్, అజిత్ పాల్గొన్నారు.

‘ఉత్తమ’ అవార్డుల అందజేత



డిచ్‌పల్లి: నిజామాబాద్‌లో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు పలువురు అధికారులు, ఉద్యోగులకు ఉత్తమ సేవలకుగాను ప్రశంసాపత్రాలను అందజేశారు. వారిలో టీఎస్ఎస్‌పీ ఏడవ బెటాలియన్‌లో విధులు నిర్వహిస్తున్న పలువురు సిబ్బంది ప్రశంసాపత్రాలను అందుకున్నారు. వీరిని బెటాలియన్ కమాండెంట్ రాంప్రకాష్, అసిస్టెంట్ కమాండెంట్స్ వెంకటేశ్వర్లు, విష్ణుమూర్తి, భాస్కర్‌రావు అభినందించారు.



నార్ల సుజాత, భూగర్భ గనుల శాఖ ఉద్యోగిని



లయన్స్ ప్రతినిధులు

నిజామాబాద్ అడిషనల్ పీపీకి..



ఖలీల్‌వాడి: నిజామాబాద్ అడిషనల్ పీపీ ఏలేటి కవితారెడ్డికి తెలంగాణ అడ్వకేట్ జనరల్ బీఎస్ ప్రసాద్, రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ వైజయంతి ఉత్తమ సేవ అవార్డును అందుకున్నారు. ఈసందర్భంగా ఆమెకు న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు.



వినాయక్ నగర్ డీ-4 సెక్షన్ కార్యాలయంలో..



టీఎన్జీవోస్ కార్యాలయం వద్ద..



డిచ్‌పల్లి సాక్షి యూనిట్ కార్యాలయంలో..



డిచ్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో..



తెయూ పరిపాలనా భవనం ఎదుట..



సిరికొండలో..



ధర్పల్లి తహసీల్దార్ కార్యాలయంలో..



జక్రాన్‌పల్లి తహసీల్దార్ కార్యాలయంలో..



ఇందల్వాయి తహసీల్దార్ కార్యాలయంలో..



కోటగల్లిలో బీజేపీ నేత ధన్‌పాల్ ఆధ్వర్యంలో..

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం



జెడ్పీ కార్యాలయంలో..



ఏడో బెటాలియన్‌లో..

సాక్షి నెట్‌వర్క్: నిజామాబాదఅర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కేంద్రంతోపాటు ఆయా నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లో జాతీయ త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థలు, వివిధ సంఘాల కార్యాలయాల్లో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జెండాకు వందనం సమర్పించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. డిచ్‌పల్లి టీఎస్ఎస్‌పీ ఏడో బెటాలియన్ ప్రధాన కార్యాలయం ఎదుట కమాండెంట్ బి.రాంప్రకాష్ జాతీయ జెండాను ఎగురవేశారు. డిచ్‌పల్లిలోని సాక్షి యూనిట్ కార్యాలయంలో యూనిట్ మేనేజర్ మహేష్ జాతీయ జెండాను ఎగురవేసి, సిబ్బందితో కలిసి జాతీయగీతం ఆలపించారు. తెలంగాణ యూనివర్సిటీ పరిపాలనా భవనం వద్ద రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరి జాతీయ జెండాను ఎగురవేసి, జాతీయ గీతం ఆలపించారు. పలు పాఠశాలల ఆధ్వర్యంలో విద్యార్థులు ఉదయమే ప్రభాతభేరి నిర్వహించారు. పలువురు విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో అలరించారు. అలాగే విద్యార్థులు దేశభక్తి గీతాలతో చేసిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. పలువురు వక్తలు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య పోరాటం, స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న సమరయోధుల త్యాగాల గురించి వివరించారు.



జిల్లా కోర్టు ప్రాంగణంలో..



అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా ఎగురవేసి, వందనం చేస్తున్న ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా



నగరంలో వైఎస్ఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో..



రాధాకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో..



టీడీపీ కార్యాలయంలో..



బీజేపీ కార్యాలయంలో..



బీఆర్ఎస్ కార్యాలయంలో..



నిజామాబాద్ రూరల్ మండల కార్యాలయంలో..



నిజామాబాద్ సీఎస్‌పీఎస్ఐలో..



నిజాం ప్యాలెస్ ఫంక్షన్‌హాల్‌లో..



డీఐజీ కార్యాలయంలో..



సీపీ ఆఫీసులో..



గౌతమ్ నగర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..



మెడికల్ కాలేజీలో..



ఎమ్మెల్సీ కవిత కార్యాలయంలో..



అశోక టవర్స్‌లో..



నిజామాబాద్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో..

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 భోళాశంకర్(తెలుగు)- 10.20 1.20,4.30,7.35 , 10.40
స్క్రీన్-2 గద్దర్-2(హిందీ)-10.00,1.10,7.20 ఓఎంజీ-2(హిందీ)-4.20 10.30
స్క్రీన్-3 జైలర్(తెలుగు)- 10.00,4.20,7.30 10.40 -ఉస్తాద్(తెలుగు)-1.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 గదర్-2(హిందీ) -11.15 భోళాశంకర్(తెలుగు)-2.50, 6.10, 9.30
స్క్రీన్-2 జైలర్(తెలుగు)-11.45,3.10,6.35 10.00
స్క్రీన్-3 ఓఎంజీ-2(హిందీ)-12.30 బ్రో(తెలుగు)-3.50 గదర్-2(హిందీ)- 6.45 10.20
స్క్రీన్-4 రాఖీ ఔర్ రాణీకి ప్రేమ్ కహానీ(హిందీ)-12.05 ఓఎంజీ-2(హిందీ)-3.40,10.15 ఉస్తాద్(తెలుగు)7.00

దేవి	బ్రో (తెలుగు)
నటరాజ్	గదర్-2(హిందీ)
లలితామహల్	భోళా శంకర్(తెలుగు)
విజయ్	జైలర్(తెలుగు)

నిధుల ప్రొసీడింగ్ కాపీల అందజేత

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ ఎంపీ కార్యాలయంలో ఎంపీ ల్యాడ్ నిధుల ద్వారా పలు కుల సంఘాల భవన నిర్మాణాల కోసం మంజూరైన నిధుల ప్రొసీడింగ్ కాపీలను ఎంపీ అర్వింద్ సభ్యులకు అందజేశారు. మున్సిపల్ ఫ్లోర్ గోపిడి స్రవంతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ లింగం, రోషన్‌లాల్ బోర, మార్వాడీలు శ్యాంసుందర్ అగర్వాల్, సీతారాం పాండే, ఓం నారాయణ, అటల్ శ్యాంసుందర్ తివారి, జుగల్ కిషోర్, జవహర్ రమేష్ దాలియా, చంద్ర ప్రకాష్ మోదాని, దినేష్ పాండే, విక్కీ అగర్వాల్, కౌన్సిలర్లు పంచరెడ్డి ప్రవళిక, శ్రీధర్, లావణ్య, ఎర్రం సుధీర్, మెట్టు విజయ్, బంటు రాము తదితరులు పాల్గొన్నారు.



బీజేపీలో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు

ప్రమాణస్వీకారోత్సవం ఆహ్వానం అందజేత



డిచ్‌పల్లి: డిచ్‌పల్లి ఖిల్లా రామాలయం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరు కావాలని ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్సీ కవితను మంగళవారం ఆలయ కమిటీ చైర్మన్ పొద్దుటూరి మహేందర్‌రెడ్డి కోరారు. హైదరాబాద్‌లో వారిని కలిసి ఆహ్వాన పత్రికలను అందజేశారు. అలాగే డిచ్‌పల్లి మండలానికి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లకు కృతజ్ఞతలు తెలిపారు. సొసైటీ చైర్మన్ జైపాల్, సర్పంచ్ గడ్డం రాధర్పష్టా రెడ్డి, ఉప సర్పంచ్ రవీందర్, వీడీసీ రైటర్ తోట సాయిలు, యాదగిరి, ఆలయ కమిటీ డైరెక్టర్ వినోద్ ఉన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,000	వెండి (కిలో)	74,600
22 క్యారెట్స్	56,547	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు	డ్రెస్డ్	200
	(కిలోకు)	లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	40	60	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	30	50	దోసకాయ	20	30
దొండకాయ	30	50	ఆలుగడ్డ	15	30
బీర్నిసుకాయ	50	70	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	25	40
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	30	50	కరివేపాకు	40	60
మెంతికూర	40	60	చామగడ్డ	40	60
కొత్తిమీర	10	20	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	70	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	50	70			

- సుభాష్‌నగర్

సంక్షిప్తం

విద్యార్థులకు జ్యూస్ పంపిణీ

డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి) ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రం, మైనార్టీ గురుకుల పాఠశాల, డిచ్‌పల్లిలోని మానవతసదన్, రాంపూర్‌లోని బీసీ గురుకుల పాఠశాలల్లో మంగళవారం విద్యార్థులకు 5వేల లీటర్ల ఫ్రూట్ జ్యూస్‌ను కామారెడ్డికి చెందిన ముత్యాల రమేష్ (టీటీడీ ఎల్ఏసీ మెంబర్), ధర్మారం(బి) గ్రామానికి చెందిన నాగేశ్వరరావు (బుజ్జి) పంపిణీ చేశారు.

ఆర్మీ జవాన్‌కు సన్మానం



ధర్పల్లి: మండలంలోని దుబ్బాక జెడ్పీహెచ్ఎస్‌లో మంగళవారం గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ హరీష్‌ను ఎస్ఎంసీ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. కమిటీ చైర్మన్ నూకల నర్సయ్య, సర్పంచ్ వెంకటేష్, వీడీసీ చైర్మన్ శేఖర్ రెడ్డి, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: మండల కేంద్రంలో మంగళవారం ఆర్మీ, నేవీ, పోలీసు ఉద్యోగులకు, సీఐ సైదా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఎంపీపీ సంగీతరాజేందర్, సర్పంచ్ రాజారెడ్డి, ఎస్సై రమేష్, ఉపసర్పంచ్ రామకృష్ణ, యూత్ నాయకుడు కనగందుల సతీష్, రాజకిషన్, సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, ఎస్సై రమేష్, హెడ్ కానిస్టేబుల్ మధుకర్, దేవేందర్, నరేష్, హరీష్, గోపాల్, ఫీల్డ్ అసిస్టెంట్ గణేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అన్నదానం

నిజామాబాద్‌నాగారం: నగరంలోని స్నేహ సొసైటీ పాఠశాలలో వికలాంగ విద్యార్థుల మధ్య మంగళవారం నగరానికి చెందిన మెహెర్ ప్రతీక్ తన తల్లిదండ్రులతో కలిసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈసందర్భంగా విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ, భోజనాలు ఏర్పాటు చేశారు. ప్రిన్సిపాల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్ అందజేత

డిచ్‌పల్లి: మండలంలోని రాంపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో మంగళవారం 10 మంది విద్యార్థులకు బయోజం కంపెనీ ప్రతినిధులు ఒక్కొక్కరికి రూ. 2,500 చొప్పున రూ.25వేలు స్కాలర్‌షిప్ అందజేశారు. లక్ష్మీనరసింహ ఫర్టిలైజర్ నిర్వాహకులు రమేష్, సర్పంచ్ పాపాయి తిరుపతి తదితరులు ఉన్నారు.

చేతివృత్తుల వారికి కేసీఆర్ అండ

మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా

నిజామాబాద్ నాగారం: చేతివృత్తుల వారికి సీఎం కేసీఆర్ అండగా ఉంటున్నారని అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా అన్నారు. నగరంలోని న్యూ అంబేడ్కర్ భవన్‌లో మంగళవారం బీసీ కులవృత్తుల వారికి రూ.1లక్ష ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పాలనలో అన్ని కులాల వారు, అన్ని మతాల వారు సంతోషంగా ఉన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందన్నారు. జిల్లా కేంద్రంలో నిర్మించిన ఐటీ హబ్ స్థానిక యువతకు ఉపాధి కల్పనలో ముందుందన్నారు. మేయర్ నీతూ కిరణ్, నాయకులు సుజీత్‌సింగ్ ఠాకూర్, సూదం రవిచందర్, సత్యప్రకాష్, సిర్ప రాజు, మల్లేష్ యాదవ్, ఖైఖాస్ మధు, ధర్మపురి, సాయివర్ధన్, రాఘవేందర్, నిచెంగు కృష్ణ, బాల్‌కిషన్, అక్తర్, మహేందర్, అరుణ్, ముత్యాలు, సీతారాం తదితరులు పాల్గొన్నారు.